APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ శనివారం 04, జులై 2026 సంపుటి: 01 సంచిక :39 పేజీలు : 04 వెల: 2-00/-

## టోల్‌ప్లాజా వద్ద భారీ అగ్నిప్రమాదం..!

- సీసీటీవీలో రికార్డైన భయానక దృశ్యాలు
- నలుగురు మృతి.. పలువురికి గాయాలు
- టోల్‌ప్లాజా వద్ద ఒక్కసారిగా మంటలు
- ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు

లక్నో, జూలై 3 : ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లా సిహోరి టోల్‌ప్లాజా వద్ద జూన్ 26న ఎల్‌పీజీ గ్యాస్ ట్యాంకర్ లీక్ కావడంతో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి





## మంగినపూడిలో 63 అడుగుల గణేశ విగ్రహానికి శ్రీకారం..!

- గణేశ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభం
- సహజ మట్టితో మహాగణపతి విగ్రహం నిర్మాణం
- ఉపాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- పర్యాటక అభివృద్ధే లక్ష్యమని కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, జూలై 3 : మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో నిర్వహించనున్న గణేశ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి 63 అడుగుల

## విజయ్‌పై వ్యాఖ్యలు డీఎంకే ఎమ్మెల్యే అరెస్ట్..!

- బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు
- ముందస్తు బెయిల్ నిరాకరణ తర్వాత అరెస్ట్
- పరువు నష్టం, ఘర్షణ ప్రేరేపణ ఆరోపణలు
- అరెస్టును ఖండించిన డీఎంకే నాయకత్వం

చెన్నై, జూలై 3 : తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత ముఖ్యమంత్రి



2వ పేజీలో

## రాయలసీమ దశాబ్దల కాలం నాటి కల నెరవేరింది

- రాయలసీమ స్టీల్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- రాయలసీమ బిడ్డగా సీఎం చంద్రబాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు
- ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, జూలై 3 అనంత సూర్య : రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం అన్నది దశాబ్దకాలం నాటి కల అని దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు సాకారం చేశారని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అనేక అవాంతరాలు వాటన్నింటినీ దాటుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్లాంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు కావడం రాయలసీమ ప్రాంతానికి గర్వకారణం అన్నారు.



## ఎస్‌ఐఆర్ జాప్యంపై వైఎస్సార్‌సీపీ వినతిపత్రం..!



- డీఆర్వోను కలిసిన కాకాణి, ప్రసన్నకుమార్ రెడ్డి
- ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- బీఎల్‌వోల కొరత, అప్‌లోడ్‌లో జాప్యంపై ఆందోళన
- సాంకేతిక సిబ్బందిని కేటాయించాలని డిమాండ్

నెల్లూరు, జూలై 3 : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమం అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నేతృత్వంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో జూన్ 15 నుంచి కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎస్‌ఐఆర్ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు.



## ఓటరు జాబితా సవరణపై టీడీపీ దిశానిర్దేశం..!

- గాజువాకలో ప్రత్యేక సమీక్ష సమావేశం
- ఓటర్ల నమోదు, సవరణలపై నాయకులకు సూచనలు
- మరణించిన వారి పేర్ల తొలగింపుపై దృష్టి
- క్లస్టర్, బూత్ స్థాయి నేతలకు మార్గనిర్దేశం

విశాఖపట్నం, జూలై 3 ఐ కార్యక్రమంలో ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పార్టీ నాయకులకు

## శింగనమల అభివృద్ధి అంశాలపై మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే భేటీ..!

- ఉండవల్లిలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి
- అదనపు తరగతి గదుల నిర్మాణానికి వినతిపత్రం
- బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల అభివృద్ధిపై విజ్ఞప్తి
- అభివృద్ధి పనులపై సానుకూలంగా స్పందించిన మంత్రి

అమరావతి, జూలై 3 : శింగనమల నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు విద్యా, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. వెస్ట్ నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేశారు.

2వ పేజీలో



## రుషికొండకు కొత్త రూపం..!

- లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం
- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహణకు ఆసక్తి సంస్థలకు ఆహ్వానం
- నెలకు రూ.25 లక్షల నిర్వహణ భారం తగ్గించడమే లక్ష్యం
- అదనపు నిర్మాణాలపై ప్రభుత్వం ఆచితూచి అడుగులు

2వ పేజీలో



## రెండు గంటల్లోనే తప్పిపోయిన బాలిక ఆచూకీ..!

- 9 ఏళ్ల చిన్నారిని సురక్షితంగా గుర్తించిన తిరుమల పోలీసులు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆధ్వర్యంలో ముమ్మర గాలింపు
- ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, బీట్ పోలీసుల సమన్వయం
- టీటీడీ విజిలెన్స్ సహకారంతో కుటుంబానికి అప్పగింత

తిరుమల, జూలై 3 : తిరుమలలో తప్పిపోయిన తొమ్మిదేళ్ల బాలికను పోలీసులు రెండు గంటల్లోపే సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వేగంగా స్పందించిన తిరుమల పోలీసుల చర్యలతో బాలిక క్షేమంగా లభించడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. బాలిక తప్పిపోయిన సమాచారం అందిన వెంటనే తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్ అప్రమత్తమైంది.



## ఉత్తరాంధ్రకు పారిశ్రామిక వరం.. ఎంఎస్‌ఎంఈ పార్కుకు శ్రీకారం..!

- శృంగవరపుకోటలో 535 ఎకరాల్లో పార్కు ఏర్పాటు
- వర్చువల్‌గా భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలే లక్ష్యం
- భూములు ఇచ్చిన రైతులకు మంత్రి అనిత కృతజ్ఞతలు

3లో










# పేరు కోసమే.. బల్లా వారి తాపత్రయం

- మార్కెట్ యార్డ్ అభివృద్దే లక్ష్యంగా.. నిస్వార్థపు అడుగులు
- ఆకస్మిక తనిఖీలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు
- రైతన్న కన్నీరు తుడిచేలా మార్కెట్లో మెరుగైన సేవలు
- గతం కంటే అమాంతం రెండింతలు పెరిగిన మార్కెట్ ఆదాయం
- కూటమి పార్టీ అధినేతలు మెచ్చేలా చైర్మన్ పదవికి న్యాయం
- ఇదీ అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి ప్రస్థానం

**అనంతపురం, జులై 3 అనంత సూర్య :**

ఏమి తక్కువ.. ఎందులో తక్కువ.. ధనం ఉంది, బలంతో కూడిన పలుకుబడి ఉంది. నిస్వార్థంగా సేవ చేయాలనే తపనకు తగ్గట్టుగా విద్యావంతురాలు కూడా. ఉన్నతమైన కుటుంబంలో పుట్టినా.. ఆ 'వీర'నారీమణి పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వం అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవితో పెద్దపీట వేసింది. ఆ కూటమి ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము కాకుండా సేవ చేస్తే వచ్చే ఆ మంచి పేరు కోసం మాత్రమే.. అదే అదే ఆ బల్లా వారి కుటుంబం తాపత్రయం పడుతోందట. ప్రభుత్వం ఆ బల్లా వారి కుటుంబంలోని ఆ నారీమణి బల్లా పల్లవికి వరించిన ఆ పదవి మార్కెట్ యార్డ్ చైర్మన్. ఇచ్చిన పదవికి న్యాయం చేసేలా మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా నిస్వార్థపు అడుగులు వేస్తోందని తెలిసింది. ఎప్పటికప్పుడు మార్కెట్లో భర్త బల్లా సురేష్ సహకారంతో ఆకస్మిక తనిఖీలు కూడా చేపడుతూ.. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోందని చెప్పక తప్పడం లేదు. అంతేకాదు రైతుల కన్నీరు తుడిచేలా మార్కెట్లో మెరుగైన సేవలు మొదలు, ప్రతి రైతు బ్రోకర్ చేతుల్లో నష్టపోకుండా.. లాభాలు వచ్చేలా కృషి చేస్తూనే, మరోవైపు మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని కూడా గతం కంటే రెండింతలు పెంచేసిందని తెలిసింది. అన్నదాతకు ఉచితంగా పరమాన్నం వడ్డిస్తూ.. అనంతపురం మార్కెట్ యార్డ్‌కు పశువులు అమ్ముకునేందుకు వస్తున్న రైతన్నలకు ఉచితంగా కడుపునింపేలా పరమాన్నం వడ్డిస్తూ.. శభాష్ అనేలా బల్లవారి పేరు నిలబెట్టేలా పల్లవి పేరు తెచ్చుకుంటుంది. రైతన్నలకు మార్కెట్లో కనీస మౌలిక వసతులు కల్పిస్తూనే, నివురుగప్పిన నిప్పులా ఉన్న అక్కడి అవినీతిని పారదోలేందుకు శక్తివంచన లేకుండా వీర వనితగా.. కనిపించకుండా కాపు కాసుకుని ఉన్న ఆ శక్తులపై ఓ యుద్ధమే చేస్తుందట బల్లా పల్లవి. అనంతపురం మార్కెట్ అభివృద్ధి కోసం ఆమె పడుతున్న తాపత్రయాన్ని చూసి కూటమి పార్టీలోని ఎందరో మహిళా నేతలు, నాయకులు సైతం 'శభాష్' అని మెచ్చుకోక తప్పడం లేదట.

మరో విశ్లేషణాత్మక కథనంపై మార్కెట్ యార్డ్ అభివృద్ధి, బల్లా పల్లవి అతి తక్కువ కాలవ్యవధిలోనే సాధించిన విజయాలను మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తాం.









# ప్రకాశ్ రెడ్డిపై పరిటాల సునీత తీవ్ర విమర్శలు

- **54 మందికి రూ.52 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. ప్రజాదర్బార్‌లో సమస్యల స్వీకరణ**
- **లోకేష్‌పై మాట్లాడే స్థాయి లేదు..**
- **ఆరోపణలు నిరాధారం' అంటూ మాజీ ఎమ్మెల్యేపై మండిపాటు**
- **పరిటాల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

అనంతపురం జూలై 3 అనంత సూర్య : అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో 54 మంది లబ్ధిదారులకు రూ.52 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, కొన్నింటికి తక్షణ పరిష్కారం చూపగా, మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో నియోజకవర్గానికి రూ.11.55 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించామని, సుమారు రూ.2,000 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టామని తెలిపారు. కార్యకర్తల కోసం మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన బీమా పథకం ద్వారా కూడా అనేక కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సునీత తీవ్రంగా స్పందించారు. తనపై హత్యాయత్నం జరిగిందన్న ఆరోపణలను ఖండిస్తూ, అవి రాజకీయ ప్రచారం కోసమే చేస్తున్న వ్యాఖ్యలని అన్నారు. మంత్రి నారా లోకేష్‌పై విమర్శలు చేసే స్థాయి ప్రకాష్ రెడ్డికి లేదని, పెట్టుబడులు, పరిశ్రమల కోసం లోకేష్ చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గత ఘటనలు, రాజకీయ ఆరోపణలను ప్రస్తావిస్తూ ప్రకాష్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన సునీత, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. అలాగే తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.






Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405